ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

# సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 5-8

## మహనీయులు కాంక్షించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సాధించిన అవతలి గుడిసె నవల.

**కుమార్ రాజా గంజి,**పంగిడిగూడెం

**ఉపోద్ఘాతం** :

"చప్పర్" అనే హిందీ నవల ఆధారంగా జయ ప్రకాష్ కర్దమ్ రచించిన ఈ నవల కుల, సమానత్వం, స్వేచ్ఛ వంటి సామాజిక, రాజకీయ అంశాలను లోతుగా చర్చిస్తుంది. ఈ కథా వ్యూహంలో చందన్ అనే పాత్ర ఉత్తర భారతదేశంలోని కట్టుబడిన కుల వ్యవస్థను విద్య ద్వారా ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాడు. అతని ప్రస్థానం సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ఉండే సమాజాన్ని నిర్మించాలనే ఉద్యమానికి ప్రతీకగా ఉంటుంది.

చందన్ పాత్ర దళిత సమాజానికి మార్గదర్శిగా నిలిచి, ఉన్నతమైన ఆశయాల సాధనకు తన కృషిని అంకితం చేస్తాడు. డా. బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆలోచనలతో స్ఫూర్తి పొందిన అతను, కుల వివక్షతను ఎదుర్కొంటూ సమాజంలో సమానత్వాన్ని స్థాపించడానికి నిరంతర పోరాటం చేస్తాడు.

ఈ నవలలో కుల వివక్షత వల్ల నలిగిన మహిళలు, నిమ్న కులాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న నిత్య సవాళ్లను వివరించారు. చందన్ పాత్ర విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రతిపాదిస్తూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రేరణగా నిలుస్తుంది. హారియా వంటి పాత్రలు చందన్ ఉద్యమానికి అండగా నిలుస్తూ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి.

ఈ నవల కేవలం విమర్శ మాత్రమే కాకుండా, ఒక కార్యాచరణ పిలుపు కూడా. సమాజంలో కుల, వర్గవివక్షలు లేకుండా సమాన హక్కులు అందరికీ లభించే సమాజాన్ని నిర్మించడం ఆవశ్యకమని, అది సాధ్యమే అని ఈ నవల పాఠకులకు గుర్తుచేస్తుంది.

**కీలక పదాలు**: కాంక్షించిన స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, మహనీయులు, సమానత్వం

**స్థూలాంశం**: "కులం పునాదులు మీద ఒక జాతిని కాని ఒక దేశాన్ని కాని నిర్మించలేము"అన్న బాబా సాహెబ్ డా.బి. అర్. అంబేద్కర్ మాటల భావజాల వ్యాప్తికి రూపం ఇస్తూ ఒక స్పష్టమైన, గమ్య నిర్దేశమైన ఉద్యమాన్ని నిర్మిస్తూ బాధిత సమాజాన్ని జాగృతం చేయటంలో నవల పాత్రలో మనకు దర్శనమిస్తుంది.

అవతలి గుడిసె నవల ప్రధాన పాత్రధారి చందన్ "విద్య అనే కాంతి చేత"ఆనాటి ఉత్తర భారతదేశ సమాజంలో నెలకొన్న ఆధిపత్య,మత కుల సాంప్రదాయాలు నిర్మూలించి. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండే నవ సమాజం నిర్మించాలనే సంకల్పం కలిగి తన చుట్టు ఉన్న ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపటానికి ప్రయత్నం చేస్తూ ఉంటాడు.

నవల ఆవశ్యకత: ఆనాడు వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక పోరాటాలు, ఉద్యమాలకు బాటలు వేసిన జ్యోతిరావు పూలే అంబేద్కర్ కాన్సిరాం, నారాయణ గురూ , సావిత్రి భాయి పూలే వంటి మహనీయులు అందరూ కులవ్యవస్థ అంటరానితనం, సనాతన వైదిక ధర్మం, శ్రమ దోపిడీ,బానిసత్వం,

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 5-8

వీటికి వ్యతిరేకంగా తమ కాలంలో వారి రచనలు, ప్రసంగాలు ద్వార నిరంతరం సమాజాన్ని చైతన్య పరిచారు.

అటువంటి గొప్ప వ్యక్తుల పోరాటానికి నిలువుటద్దం “అవతలి గుడిసె” నవల ప్రధాన నాయకుడు చందన్ మహనీయుల లక్ష్యాల ఆశయాల సాధన “కాగడ”పుణికి పుచ్చుకుని స్ఫూర్తిగా నిలుస్తాడు. ఈ నవల మూలంలో “చప్పర్” పేరుతో జయ ప్రకాష్ కర్దమ్ రచించారు. హిందీ సాహిత్యపు మొట్టమొదటి దళిత నవలగా ప్రాచుర్యం పొందిన అవతల గుడిసె “చప్పర్” నవల ద్వారా రచయిత సమాజంలో వెనకబడిన దళితుల సంఘర్షణను అవమానాలను ఆధిపత్య వర్గాలు వాళ్ళు చేస్తున్న దోపిడీ అణిచివేత.నిమ్నకులాల స్త్రీలపై జరుగుతున్న సామూహిక అత్యాచారాలను గూర్చి యదార్ధ వాస్తవిక సత్యాలను చిత్రీకరించారు.

మూలంలో చప్పర్ అనే పేరు మీద హిందీలో రచించబడిన నవలను తెలుగులో అవతలి గుడిసెగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన హిందీ విభాగంలో గత మూడు దశాబ్దాలుగా ప్రొఫెసర్ ప్రస్తుతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ సేవలు అందిస్తున్న వి. కృష్ణ గారు తెలుగులోకి అనువాదించారు.

నవలా ఇతివృత్తం: నవల ప్రధాన ఇతివృత్తంలోకి చూసినట్లయితే ఉత్తరప్రదేశ్ లోని మాతాపూర్ అనే గ్రామం కేంద్రంగా సాగుతుంది. గంగానది తీరానికి ఎగువవైపు అగ్రవర్ణ వర్గాలు, దిగువ వైపు భాగంలో సవర్ణులు దళితులు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు.ఆ కుటుంబాలలో సుక్కా రమియాల ఒక కుటుంబం వారి కుమారుడు చందన్. మిగిలిన వారిలా కాకుండా చందన్ చదువుకోవాలని ఆశ కలిగి ఉంటాడు తల్లిదండ్రులు అతనికి సహాయంగా నిలబడతారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు బాలేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుక్కాను చూసి రమియా చందన్ ఇంటికి వచ్చేమని చెప్పండి అడిగినప్పుడు . సుక్కా ఎవరైనా కడుపులోనే పెద్ద పెద్ద హోదాలు కలిగి పుడతారా ఏమిటి? అందరూ చదువుకునే కదా పెద్దవాళ్ళు అయ్యేది అని చదువు విలువ రమియాకు అర్థం అయ్యేలా తెలుపుతాడు.” దేవుడు దయవల్ల చందన్ కలెక్టరో, ఇన్స్పెక్టర్ కానీ వాడు కారులో తిరుగుతాడు, బంగాళలో ఉంటాడు.”ఇలా తమ కుమారుడు తమలా కూలివాడిగా బానిసగా రోజువారీ శ్రమజీవిగా మిగిలి పోకుండా పెద్ద పెద్ద చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడి స్వేచ్ఛగా జీవించాలని కలలు కంటారు. చందన్ ఉన్నత విద్య కోసం పట్టణం వెళతాడు ఈ విషయం తెలుసుకున్న ఆ ఊరి గ్రామ పెద్ద ఠాగూర్ హోర్నా సింగ్ మెల్ల కన్ను పండితుడు. సుక్కాతో చందన్ ను తిరిగి ఊరికి తీసుకురమ్మని ఇక్కడే ఏదో ఒకటి చిన్న ఉద్యోగం చూసుకోమని ఇంతవరకు గ్రామం నుండి నిమ్న వర్గాల పిల్లలు, అగ్రవర్ణ వర్గాల పిల్లలు ఉన్నత చదువుల కోసం పట్టణం వెళ్ళలేదు. “ఒక మాదిగ కులం వాడు అయినా సుక్కా కొడుకు మనందరి మొహాలను నలుపు చేయడానికి బయలుదేరాడు,అందరి ముక్కు తెగిపడ్డట్లు అయింది,ఒక మాదిగ వాడు అందరి తల మీద ఉచ్చ పోసాడు” తప్పు చేసావు సుక్కా తప్పు చేసావు, పశ్చాత్తాపం పడాలి సుక్కా, పశ్చాత్తాపం” అని ఒత్తిడి తీసుకువస్తారు . వారి దుష్ట ఆలోచనలను గమనించిన సుక్కా పావురం వలె నిష్కపటంగా పాము వలె యుక్తిగా ఆలోచించి తన కొడుకు చదువే ముఖ్యమని భావించి వెనక్కి తీసుకువచ్చి ఈ బానిసత్వంలో వాడి జీవితం నాశనం చేయకూడదని దానికోసం గ్రామ పెద్దలు యొక్క తీర్పును ఎదిరించి ఊరి నుండి ఎలివేతకు గురి అవుతాడు. ఈనాటి సమాజంలో కూడా కులం ,మతం పేరిట అనేక ఎలివేతల సంఘటనలను చూడడం జరుగుతుంది. ఈ నవలలో చందన్ అసమానతలు, కుల ,మత భేదాలను నిర్మూలించే కథానాయకుడిగా మనకు కనిపిస్తాడు.

చందన్ పట్టణం వచ్చినప్పుడు హరియా అనే వృద్ధుడి ఇంట్లో ఉంటాడు. హరియా ఎటువంటి అద్దె తీసుకోడు. గ్రామాల్లో లాగా పట్టణాలో ఇక్కడ అనేక వివక్షతతో కూడిన పరిస్థితులు చూసి నిరాశ చెందుతాడు. సంత్ నగర్ జే జే కాలనీలలో రకరకాల పనులు చేసుకుని జీవనం కొనసాగించే వివిధ నిమ్నజాతుల శ్రామికులు ఉండేవారు. వర్షాకాలం మొదలైన వర్షాలు పడకపోవడం చేత ఆ కాలనీ వారు యజ్ఞం నిర్వహించాలని నిర్ణయిస్తారు. చందన్ వద్దకు చందాకు వచ్చిన వారితో ఇలా అంటాడు.”యజ్ఞం

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 5-8

యాగం అన్నీ వ్యర్థం అంతా మోసం దీనివల్ల ఒరిగేది లేదు ప్రపంచంలో దేవుడు దేవత లేడు అందుకే కురిపించడం సాధ్యం కాదు" వారికి వాస్తవికత వైపు ఆలోచించేలా జ్ఞాన పూర్వకంగా అర్థం అయ్యేలా చెప్పడానికి ప్రయత్నం చేసి సఫలమవుతాడు. మతం అనేది దాని మనుగడ కోసం ప్రజలను కట్టుబాట్లు సాంప్రదాయాలు పేరట భయభ్రాంతులను చేసి వాడుకుంటుంది. మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి స్కూల్స్ ప్రారంభించండి వీధి వాడలు ఎంత అధ్వానంగా ఉన్నాయి కొద్దిపాటి వర్షానికి గుంతలో నీళ్లు బురద వచ్చేస్తుంది, నడవడానికి ఎంతో కష్టంగా ఉంటుంది వీటిని బాగు చేయవచ్చు వీటి నిమిత్తం నేను కూడా మీతో పాటు నడుస్తాను సాయం చేస్తాను అని అభయమిస్తాడు. మూఢనమ్మకాలు నుండి ప్రజలను వెలుగులోకి నడిపించి వాళ్లు వాస్తవాన్ని గ్రహించేలా చందన్ ప్రదర్శించిన సమయోచిత జ్ఞానం మనకు కనిపిస్తుంది.

తన స్నేహితుల సహాయంతో చందన్ కాలనిలో చిన్న పాఠశాల ప్రారంభిస్తాడు. వారికి అక్షర జ్ఞానం అందించడం మొదలు పెడతాడు. ఇదే సమయంలో కమల అనే ఆవిడ తన కొడుకు కిల్లర్ బడిలో చేర్పించడానికి వస్తుంది పిల్లవాడి తండ్రి పేరు అడిగినప్పుడు కమల మౌనంగా వెళ్ళిపోతుంది. కమల సామూహిక అత్యాచారానికి గురైన అభాగ్యురాలు. మనదేశంలో మరి ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో నిమ్న జాతి మహిళలు మీద ఎక్కువగా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ దిశ వంటి చట్టాలు ఎన్ని వచ్చినా అవి బాధితులకు న్యాయం చేయడం లేదు. కమల తనకు జరిగిన అన్యాయం ఇంకా ఎవరికీ జరగకూడదని చందన్ చేస్తున్న సామాజిక పోరాటంలో కీలకమైన కర్తవ్యం నిర్వహిస్తుంది.

ఈ నవలలో మరొక ముఖ్యమైన పాత్ర హరియా. చందన్ చదువు కోసం సామాజిక పోరాటాల నిమిత్తం ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగించి ఆర్థిక సహాయం అందించి ముందుకు నడిపిస్తాడు. తెలుసు కదా బిడ్డ నేనొక త్రాగుబోతును నా సంపాదనలో ఎక్కువ భాగం మద్యపానముకే ఖర్చు చేస్తున్నాను ఈరోజు నుండి మద్యం త్రాగడం మానేస్తాను. చందన్ జీవితం హరియాను ఎంతగా ప్రభావితం చేసిందో అతని మార్పును బట్టి అవతలి గుడిసెలోని పాత్ర ద్వారా దళిత సమాజంలో వ్యసనాలకు బానిసలై తమ కుటుంబాలను వీధిపాలు చేసుకుంటున్న వాళ్లకు కనువిప్పు కలిగించేదిగా ఉంటుంది. హరియా చాలా కష్టజీవి తన జీవితంలో జరిగిన విషాదాన్ని మర్చిపోలేక నిత్యం మానసికంగా కృంగిపోతూ ఉంటాడు. అటువంటి చీకటిమయమైన జీవితంలోకి చందన్ ప్రవేశంతో ఒక కొత్త జీవితం ప్రారంభమవుతుంది. అన్ని బాధలు మర్చిపోయి సంతోషంగా జీవిస్తాడు,అందుకే చందన్ కోసం తన మద్యం అలవాటును మానేందుకు సిద్ధపడతాడు.

నవలా విశ్లేషణ: చందన్ ఏ ఉన్నత లక్ష్యం కోసం సామాజిక ఉద్యమం మొదలుపెట్టాడో అనాది కాలంలో చుట్టుప్రక్కల అన్ని గ్రామాలకు అగ్నిపర్వత విస్ఫోటనం వల్ల లావా ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో ఆ విధంగా తన స్వగ్రామమైన మాతాపూర్ కు వ్యాపించింది. ఆ గ్రామ పెద్ద ఠాగూర్ హర్నం సింగ్ కుమార్తె రజిని తన గ్రామంలో కుల,మత వర్గ వైశ్యామ్యాలు నిర్మూలన కోసం చందన్ తో ప్రేరేపించబడి పనిచేస్తుంది రజిని చందన్ కు చిన్ననాటి బాల స్నేహితురాలు. తన తండ్రి దుష్ట స్వభావం ఆమెలో కనిపించదు అతనితో ఏకీభవించదు. "మన స్వార్థం కోసం ఇతరులను బలి చేయడం మంచిది కాదు ప్రతి ఒక్కరు స్వతంత్రంగా స్వాలంబనతో జీవించాలని కోరుకుంటారు పేదరికంలో జీవించాలని ఎవరి కోరుకుంటారు కాలం మారుతుంది ప్రజలు తమ హక్కులను తెలుసుకొని దోపిడీ బానిసత్వం నుండి బయటికి వచ్చి ఐక్యంగా ఉండాలని చైతన్యవంతులవుతున్నారని" హర్నం సింగ్ తెలిపి మార్పు తీసుకువస్తుంది. అతను పశ్చాత్తాపం చెంది తాను అప్పటివరకు అన్యాయంగా సంపాదించిన ప్రతిదాన్ని తిరిగి ప్రజలకు ఇచ్చివేయడం జరుగుతుంది అందరితో సమానంగా కలిసి జీవించడానికి ఇష్టపడతాడు. భారత రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ అనుభవించాలని గ్రామం నుండి ఎలివేయబడిన చందన్ తల్లిదండ్రుల బాధ్యతలు తిరిగి వాళ్లను గ్రామంలోకి తీసుకురావడం, మాతాపూర్ చుట్టుప్రక్కల గ్రామాల్లో సామాజిక ఉద్యమం,కుల నిర్మూలన

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 5-8

కోసం విస్తృత ప్రచారం కల్పించి ఆధునిక భావజాలాలు కలిగి ఉన్న చైతన్యవంతమైన స్త్రీగా రజిని అర్థం చేసుకోవచ్చు.

**ముగింపు**: ఈ అవతలి గుడిసె నవల దళిత దృక్పథంతో కాకుండా మహనీయులు కాంక్షించిన స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం సాధించినదిగా చూడాలి. సమాజాన్ని మేల్కొల్పడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు సమర్పణతో కూడిన చందన్ తల్లిదండ్రుల త్యాగం గమనించవచ్చు స్త్రీ చైతన్యమునకు ప్రతీకకా నిలిచిన రమియా,కమల, రజిని పాత్రలు. సుక్కా నిష్కపటమైన ప్రవర్తన, ఎక్కడ కూడ హింసను ప్రదర్శించకుండా అహింసాయుతమైన బుద్ధుని మార్గం కలిగి అన్నిటినీ ఓర్పుగా భరించి సమ సమాజం స్థాపించుటలో ఎంతో అమూల్యమైన పాత్ర పోషించాడు. ఈనాటి సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను మన వాస్తవిక జీవితాల్లో అనునిత్యం చూస్తున్నాము. వీటికి పరిష్కార మార్గాలను ఆలోచించవలసిన వారమై. మనం వచ్చిన సమాజానికి ఎంత మాత్రము ప్రయోజనకరంగా ఉంటున్నాము ,అనేది ఆత్మ పరిశీలన చేసుకుని. వర్గ, ప్రాంత, కుల ,మత వైశ్యామ్యాలు లేని ఆర్థిక సమానతలు దోపిడీ లేని సమాజం నిర్మించడంలో నా వంతు కర్తవ్యం ఎంతో ఉందని ఈ నవల ద్వారా గ్రహించటం జరిగింది.

**ఆధార గ్రంథాలు**:

1.అవతలి గుడిసె (హిందీ సాహిత్యపు మొట్టమొదటి దళిత నవల) ప్రచురణ జూలై 2021.
2.సందీప్. వొటరికరి(అంబేద్కర్ దార్శనికతకు నిలువుటద్దం అవతలి గుడిసె నవల)
3.వెంకటాద్రి . సిలపాక (అసమానతలు లేని సమాజం కాంక్షించిన నవల అవతలి గుడిసె) ప్రచురణ ఏప్రిల్/ 24/ 2022